# ప్రజావాణిపై అవగాహన తరగతులు

జిల్లా పరిషత్, న్యూస్‌లైన్

సమస్యలపై ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారానికి జూన్ ఒకటి నుంచి ఆన్‌లైన్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు. ప్రతి అధికారి నెట్‌లో వారికి సంబందించిన అర్జీలు చూసి వారం రోజుల్లో సమాధానం నెట్‌లో పెట్టాలని సూచించారు. ప్రజావాణి పేరుతో నిర్వహిస్తున్న అర్జీల స్వీకరణ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన తరగతులు బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగాయి. ఈ అవగాహన తరగతుల్లో గుంటూరు డివిజన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పట్టణాల్లో ఈ-సేవా కేంద్రాల్లో, మండల రూరల్ సర్వీస్ డెలివరీ పాయింట్స్ ద్వారా అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. కలెక్టర్ ప్రతిరోజు నెట్‌లో వివిధ శాఖలకు ఎన్ని అర్జీలు వచ్చింది... వారంలో ఎన్ని పరిష్కరించింది పరిశీలిస్తారన్నారు. ప్రతి కార్యాలయం ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి జిల్లా కోఆర్డినేటర్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతి అర్జీ నమోదయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ప్రతి అధికారికి యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌లు ఇవ్వటం జరుగుతుందన్నారు.

## డీఆర్‌సీ హాల్‌లో శిక్షణ...

ప్రజావాణి కార్యక్రమంపై బుధవారం స్థానిక డీఆర్‌సీ హాల్‌లో జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అర్జీల స్వీకరణ, నమోదు వంటి అంశాలు కంప్యూట ర్‌లో పొందుపరిచే విధానం, అర్జీదారునకు వెంటనే రశీదు ఇచ్చే విధానాన్ని వివరించారు. ఈ విధానంలో ఒక్కొక్క అధికారికి ఒక్కో పాస్‌వర్డ్ ఉంటుందని ఇన్‌ఫర్మేషన్ అధికారి నారాయణ తెలిపారు. రిపోర్ట్, యాక్షన్ తీసుకున్న తరువాత కంప్యూటర్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా తెలుగులో మాత్రమే ఉండే విధంగా సాఫ్ట్‌వేర్ తయారు చేయడం జరిగిందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి జోషిబాబు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.